సారంగాపూర్: దుబ్బరాజన్న ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దంపతులు

కోరుట్ల: మహాదేవస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

ధర్మపురి: నేరెళ్ల సాంబశివాలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి ఈశ్వర్

ధర్మపురి: అక్కపెల్లి రాజేశ్వరాలయంలో పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

హరహర మహాదేవ..

శంభో శంకర

• ఘనంగా మహాశివరాత్రి వేడుకలు • కిటకిటలాడిన శివాలయాలు • వైభవంగా శివపార్వతుల కల్యాణం

ధర్మపురి: గోదావరి నదిలో స్నానాలు చేస్తున్న భక్తులు

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలోని శైవలయాలన్నీ శివనామస్మరణతో మార్మోగాయి. హరిహర క్షేత్రాలు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాలను రకరకాల పుష్పాలతో అలంకరించారు. అలాగే విద్యుత్ దీపాలంకరణలతో మిరుమిట్లు గొలిపాయి. అనంతరం శివాలయాల్లో భక్తులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా అర్ధరాత్రి భక్తులు శివలింగానికి అభిషేకాలు నిర్వహించి బిల్వపత్రం, గోగుపూలతో ప్రత్యేక పూజలు జరిపి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే రాత్రి శివపార్వతుల కల్యాణం, అర్ధరాత్రి లింగోద్భవ దర్శనం నిర్వహించారు. గ్రామాల్లో శివదీక్షాపరుల శోభాయాత్రలతో శివనామస్మరణం మార్మోగింది.

పెగడపల్లి: రాజన్న ఆలయంలో నిర్వహించిన అభిషేకంలో పాల్గొన్న భక్తులు

మేడిపల్లి: దమ్మన్నపేట, తొంబర్‌రావుపేటలోని ఆలయాల్లోని శివలింగం, స్వామివారు

సారంగాపూర్, మార్చి 8: పెంబట్ల కోనాపూర్‌లోని దుబ్బ రాజేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దంపతులు వేర్వేరుగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయుర్వేద మెడికల్ ఉచిత క్యాంపును ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. తుంగూర్‌లోని గుట్ట రాజేశ్వరస్వామి, బీర్‌పూర్‌లోని లక్ష్మీనరసింహస్వామి అనుబంధ శివాలయంలో గుట్ట రాజేశ్వరస్వామి, పార్వతీదేవి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. బీర్‌పూర్‌లో రాత్రి ఉత్సవమూర్తులను ఊరేగించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, మాజీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, బీజేపీ నాయకురాలు శ్రావణి, ఎంపీపీ రమేశ్, జడ్పీటీసీలు మనోహర్‌రెడ్డి, పద్మ, వైస్ ఎంపీపీలు సురేందర్, లక్ష్మణ్‌రావు, ఆలయ ట్రస్టు ఫౌండర్ శంకరయ్య, ఈవో అనూష, కేడీసీసీబీ డైరెక్టర్ రాంచందర్‌రావు, ఆలయ చైర్మన్ స్రామాట్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి, మార్చి 8: ధర్మపురి క్షేత్రంలోని రామలింగేశ్వరాలయం, అక్కపెల్లి రాజేశ్వరాలయం, నేరెళ్ల సాంబశివాలయం, బుగ్గారంలోని సాంబశివనాగేశ్వరాలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పూజలు నిర్వహించారు. ఈవో శ్రీనివాస్, అక్కపెల్లి రాజేశ్వరాలయం చైర్మన్ సత్యనారాయణ ప్రభుత్వ విప్‌నకు ఘన స్వాగతం పలికారు. నేరెళ్ల సాంబశివాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పూజలు నిర్వహించారు. ధర్మపురిలోని గోదావరి నదిలో భక్తులు స్నానాలాచరించి, శివాలయాల్లో స్వామివారిని దర్శించుకున్నారు.

మల్లాపూర్, మార్చి 8: మండల కేంద్రంలోని కనకసోమేశ్వరస్వామి జాతర అంగరంగ వైభవంగా జరిగింది. అర్చకుడు ప్రభాకర్‌శర్మ ఆధ్వర్యంలో నిత్యపూజ, కల్యాణం, రుద్రహోమం, తెప్పోత్సవం నిర్వహించారు. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జడ్పీ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర రావు ఏర్పాట్లను పరిశీలించారు. ఇక్కడ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, దేవదాయ కమిటీ అధ్యక్షుడు గంగరాజం, సీఐ నవీన్, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్/పెగడపల్లి, మార్చి 8: మెట్‌పల్లి మండలం ఆత్మకూర్, చౌలమద్ది, వెల్లుల్ల, వేంపేటలోని శివాలయాల్లో స్వామి వారి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. పెగడపల్లిలోని స్వయంభూ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో చలువ పందిళ్లు, తాగు నీరు, వైద్య సౌకర్యం కల్పించగా, ఎస్‌ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో ఏఎస్‌ఐ సతీశ్ గట్టి బందోబస్తు నిర్వహించారు. పూజారులు శ్రీనివాస్, రాజేశ్వర్, వినయ్‌శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి హోమాలు, సామూహిక అభిషేకాలు చేపట్టారు. రాత్రి శివపార్వతుల కల్యాణం, అర్ధరాత్రి లింగోద్భవదర్శనం నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గంగారెడ్డి, పోచయ్య తెలిపారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, భూపాలపల్లి జడ్జి జయరాంరెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. వెంగళాయిపేట, నంచర్ల, బతికపల్లిలోనూ శివరాత్రి వేడుకలు చేపట్టారు.

జగిత్యాల టౌన్/జగిత్యాల రూరల్, మార్చి 8: జిల్లా కేంద్రంలోని గుట్ట రాజరాజేశ్వరస్వామి ఆలయం, అంగడిబజార్‌లోని భక్తమార్కండేయ, టవర్‌సర్కిల్‌లోని శివాలయం, అరవింద్‌నగర్‌లోని అభయ ఆంజనేయస్వామి, మంచినీళ్లబావి సమీపంలోని మడళేశ్వరస్వామి, జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస పౌలస్తేశ్వరస్వామి ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దంపతులు, మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, మాజీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి పూజలు నిర్వహించారు.

మల్యాల/మేడిపల్లి/మారుతీనగర్/రాయికల్/కథలాపూర్, మార్చి 8: కొండగట్టు అంజన్న ఆలయంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఈవో వెంకటేశం పాల్గొన్నారు. మల్యాల, మేడిపల్లి, భీమారం, మెట్‌పల్లి మండలాల్లోని ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం జరిగింది. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షుడు హరిచరణ్‌రావు, ఎంపీపీ ఉమాదేవి పాల్గొన్నారు. మెట్‌పల్లిలో ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో భక్తులకు పండ్లు, తాగు నీటిని పంపిణీ చేశారు. రాయికల్, కొత్తపేట, ఇటిక్యాలలోని శివాలయాల్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పూజలు నిర్వహించారు. కథలాపూర్ మండలం చింతకుంటలోని తారకేశ్వర స్వామి ఆలయంలో టీటీడీ మనగుడి కార్యక్రమంలో భాగంగా భజన నిర్వహించారు. భూషణరావుపేట శివాలయంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, గంభీర్‌పూర్‌లో ఎంపీపీ రేవతి, చింతకుంటలో జడ్పీటీసీ నాగం భూమయ్య ప్రత్యేక పూజలు చేశారు.

కోరుట్ల/కోరుట్లరూరల్/ఇబ్రహీంపట్నం, మార్చి 8: కోరుట్లలోని పురాతన మహాదేవ స్వామి ఆలయం, భక్త శివమార్కండేయ కోటి నవదుర్గాలయం, నగరేశ్వరాలయం, నందీశ్వరాలయంలో స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. మహాదేవస్వామి ఆలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ లింగానికి పాలాభిషేకం చేశారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు అనిల్, మైనార్టీ అధ్యక్షుడు ఫహీం, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు నరేశ్, నాయకులు మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, గంగాధర్, అరుణ్ ఉన్నారు. కోరుట్ల రూరల్ మండలం వెంకటాపూర్‌లోని ఆలయంలో ఎంపీపీ నారాయణ-లింబక్క దంపతులు స్వామి వారికి పూజలు నిర్వహించారు. సంగెం గ్రామంలోని సంగమేశ్వరాలయంలో శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూర్, యామాపూర్, వేములకుర్తి, మూలరాంపూర్, ఎర్దండి, వర్షకొండ, డబ్బాలోని శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ భీమేశ్వరీ, జడ్పీటీసీ భారతి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కృష్ణారావు పాల్గొన్నారు.

మల్లాపూర్/గొల్లపల్లి/కొడిమ్యాల, మార్చి 8: మల్లాపూర్ మండలంలోని వేంపల్లి, కొత్తదాంరాజ్‌పల్లి, సిరిపూర్, పాతదాంరాజ్‌పల్లి, వాల్గొండ, హుస్సేన్‌నగర్, మొగిలిపేట, గొల్లపల్లి మండలం రాపల్లి రాజరాజేశ్వరస్వామి, లొత్తునూర్ రాజరాజేశ్వర స్వామి, గొల్లపల్లి శివాలయం, చిల్వకోడూర్ రామలింగేశ్వర స్వామి, శ్రీరాములపల్లి మార్కండేయ ఆలయంలో శివపార్వతుల కల్యాణం కనుల పండువగా జరిగింది. రాపల్లిలో ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించారు. కొడిమ్యాలలోని స్వయంభూ లింగానికి, లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజాప్రతినిధులు స్వామి వారిని దర్శించుకున్నారు.

బోర్‌మోటార్ ఏర్పాటుకు భూమిపూజ

సారంగాపూర్, మార్చి 8: లక్ష్మీదేవిపల్లిలోని నల్లపోచమ్మ ఆలయంలో శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద రూ.1.50 లక్షలతో బోర్‌మోటార్ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సురేందర్, నాయకులు రమణ, రమేశ్, కొమురయ్య, మల్లేశం, గంగాధర్, శేఖర్, రాజం, రాజయ్య, అంజన్న, గంగన్న, ఉపేందర్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ అమలులో మహిళలకు అన్యాయం

• ధర్నా చౌక్ వద్ద కవితతో పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్

ధర్నాలో మాట్లాడుతున్న దావ వసంత

జగిత్యాల, మార్చి 8: జీవో-3ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్ అమలులో జరుగుతున్న అన్యాయంపై హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద ఎమ్మెల్సీ, భారత్ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ధర్నాచౌక్‌లో కవితతో కలిసి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత పాల్గొన్నారు. అలాగే వేములవాడ రాజరాజేశ్వర స్వామి, పెంబట్ల దుబ్బరాజేశ్వరస్వామి తీర్థప్రసాదాలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు దావ వసంత-సురేశ్ దంపతులు అందజేశారు. పరమశివుడి ఆశీస్సులు కవితపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉత్తమ ఉద్యోగిగా దాసరి చంద్రశేఖర్

చంద్రశేఖర్‌కు అవార్డు అందజేస్తున్న సజ్జనార్

జగిత్యాల, మార్చి 8: జిల్లా కేంద్రానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి దాసరి చంద్రశేఖర్ ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్నారు. ఇటీవల ముగిసిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో ఉత్తమ సేవలు అందించినందుకు గానూ ఆర్టీసీ సెక్యూరిటీ విభాగంలో దాసరి చంద్రశేఖర్‌కు ఈ అవార్డు దక్కింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి కానిస్టేబుల్ రమణ, హెడ్‌కానిస్టేబుల్ చంద్రశేఖర్‌కు అవార్డు దక్కింది. అవార్డుతో పాటు రూ.2వేల రివార్డును అందించారు. చంద్రశేఖర్ హైదరాబాద్‌లో సజ్జనార్ చేతుల మీదుగా అవార్డు తీసుకోగా, ఆర్టీసీ డిపో మేనేజర్, ఇతర అధికారులు అభినందించారు.

అంజన్నను దర్శించుకున్న ప్రముఖులు

కొండగట్టు అంజన్న ఆలయంలో సినీ రచయిత విజయేంద్రప్రసాద్

మల్యాల, మార్చి 8: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో శుక్రవారం సినిమా డైరెక్టర్ రాజమౌళి తండ్రి రచయిత విజయేంద్రప్రసాద్, వేములవాడ సబ్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి రవీందర్ వేర్వేరుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు, సిబ్బంది వారికి స్వాగతం పలికారు. అనంతరం వారిని సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈవో వెంకటేశం, పర్యవేక్షకుడు సునీల్, ప్రధాన అర్చకుడు రామకృష్ణ, రంగన్న, ఉపప్రధాన అర్చకుడు చిరంజీవస్వామి తదితరులున్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

ధర్మపురి, మార్చి 8: ధర్మపురి పట్టణశివారులోని అక్కపెల్లి రాజేశ్వరాలయంలో శుక్రవారం శివపార్వతుల కల్యాణం కనుల పండువగా జరిగింది. సాయంత్రం ఉత్సవమూర్తులను వేదికపై ఆసీనులను చేసి వేదపండితుడు రమేశ్‌శర్మ ఆధ్వర్యంలో కల్యాణ క్రతువును అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థాన అనుబంధ ఆలయమైన రామలింగేశ్వరాలయంలో అర్ధరాత్రి ఒంటి గంటకు స్వామివారి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈవో శ్రీనివాస్ మేళతాళాలతో ఆలయాలకు చేరుకొని శివపార్వతులకు పట్టు వస్త్రాలు, కల్యాణ తలంబ్రాలను సమర్పించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, దేవస్థానం రెనోవేషన్ కమిటీ సభ్యులు రామన్న, అక్కపెల్లి రాజేశ్వరాలయం చైర్మన్ సత్యనారాయణ ఉన్నారు. కాగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.


అక్కపెల్లి రాజేశ్వరాలయంలో శివపార్వతుల కల్యాణం జరిపిస్తున్న పండితులు

ట్రాఫిక్ జామ్ కావడంతో పొలాల గట్ల నుంచి తిరిగి వెళ్తున్న భక్తులు

రెండు గంటలు ట్రాఫిక్ జామ్

• ఇబ్బందులు పడ్డ మహిళలు, చిన్నారులు

కోటిలింగాల వద్ద ట్రాఫిక్‌లో ఇరుక్కున్న భక్తులు

వెల్గటూర్, మార్చి 8: భక్తులు ఉదయం నుంచే గోదావరిలో స్నానాలాచరించి కోటిలింగాల కోటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు బారులు తీరారు. కాగా భక్తులు వారి వాహనాలను ఇష్టానుసారంగా రోడ్డుకిరువైపులా పార్కింగ్ చేసి వెళ్లారు. తిరిగి వెళ్లే క్రమంలో కిలోమీటర్ పొడవునా ట్రాఫిక్ జామ్ అయ్యింది. సుమారు రెండున్నర గంటల పాటు చిన్న పిల్లలు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాలినడకన వచ్చిన భక్తులు పొలాలు, చేన్ల గట్లపై నుంచి వెళ్లారు. చివరకు ధర్మపురి సీఐ, పోలీసులు, యువకులు స్వచ్ఛందంగా ప్రత్యేక చొరవ తీసుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేయించారు. కాగా కోటిలింగాల కోటేశ్వరస్వామి ఆలయంలో మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్-స్నేహలత దంపతులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వేర్వేరుగా స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, ఎంపీటీసీ రాజేశ్వరి, రాష్ట్ర నాయకుడు దొరిశెట్టి వెంకటయ్య, రాంచందర్‌గౌడ్, జగన్, ఏలేటి చంద్రారెడ్డి, ఈవో కాంతరెడ్డి ఉన్నారు.

యువకుడి దారుణ హత్య?

• తలపై నరికి బావిలో పడేసిన దుండగులు

సురేశ్ (ఫైల్)

రాయికల్, మార్చి 8: పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లిన యువకుడు దారుణ హత్యకు గురై తన వ్యవసాయ బావిలో శవమై తేలాడు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. తాట్లవాయి గ్రామానికి చెందిన నాగెల్లి సురేశ్(25) వ్యవసాయం చేస్తుంటాడు. ఈనెల 7న ఉదయం పొలానికి నీళ్లు పెట్టేందుకు ఇంటి నుంచి తన బైక్‌పై వెళ్లాడు. సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో సురేశ్ తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు అర్ధరాత్రి వరకు వెతికినా ఆచూకీ దొరకలేదు. కాగా అనుమానం వచ్చిన స్నేహితులు, కుటుంబసభ్యులు శుక్రవారం పొలం వద్దకు వెళ్లి వెతకగా అక్కడ సురేశ్ బైక్ కనిపించడంతో పాటు, బావి వద్ద రక్తపు మరకలు కనిపించాయి. అనుమానం వచ్చి బావిలోని నీటిని తొలగించడంతో సురేశ్ మృతదేహం కనిపించింది. దీంతో కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్‌ఐ అజయ్, పోలీసులు సురేశ్ మృతదేహాన్ని బావి నుంచి బయటకు తీసి చూడగా తలపై నరికి చంపి, బావిలో పడేసిన ఆనవాళ్లను గుర్తించారు. ఘటనా స్థలాన్ని జగిత్యాల డీఎస్పీ రవిచందర్, రూరల్ సీఐ ఆరిఫ్ అలీఖాన్, ఎస్‌ఐ అజయ్ పరిశీలించారు. డాగ్ స్క్వాడ్‌తో పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాలలోని దవాఖానకు తరలించారు. మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల రూరల్/జగిత్యాల/మల్యాల/మెట్‌పల్లి/కొడిమ్యాల, మార్చి 8: జగిత్యాల, మల్యాల , మెట్‌పల్లి, కొడిమ్యాల మండలాల్లో, జగిత్యాల, మెట్‌పల్లి పట్టణాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో 33/11కేవీ విద్యుత్ ఉపకేంద్రాల్లో మరమ్మతుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు, రైతులు సహకరించాలని వారు కోరారు.

జీరో బిల్లు అందజేత

కొడిమ్యాల, మార్చి 8: మండలంలోని డబ్బుతిమ్మాయిపల్లిలో ఎంపీటీసీ డబ్బు జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో బిల్లును గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా జీరో బిల్లు రాని వారు మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులందరికీ గృహజ్యోతి పథకాన్ని అందజేస్తామని పేర్కొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

మెట్‌పల్లి రూరల్: ఆత్మనగర్ పంచాయతీ కార్యాలయంలో మహిళలను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ శ్రీనివాస్

మెట్‌పల్లి రూరల్, మార్చి 8: మండలంలోని ఆత్మనగర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను మాజీ సర్పంచ్ జరుపుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రజిత, మాజీ ఉప సర్పంచ్ విజయ్, పంచాయతీ కార్యదర్శి నిజాముద్దీన్, మాజీ ఎంపీపీ నీల, న్యాయవాది సుమలత ఉన్నారు.

జగిత్యాల టౌన్, మార్చి 8: తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో మహిళల హక్కులు, బాధ్యతలపై జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, జిల్లా అంబుడ్స్‌మెన్ అధికారి కృష్ణారెడ్డి అవగాహన కల్పించారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన కేంద్ర, రాష్ట్ర పెన్షనర్ల మహిళలైన బొబ్బాటి కరుణ, విజయలక్ష్మి, హేమలత, ప్రభావతిని సన్మానించి అవార్డులు అందించారు. కార్యక్రమంలో గౌరిశెట్టి విశ్వనాథం, పీసీ హన్మంతరెడ్డి, వెలుముల ప్రకాశ్‌రావు పాల్గొన్నారు.

మేడిపల్లి, మార్చి 8: మేడిపల్లిలోని కేజీబీవీ పాఠశాల ఆవరణలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళా ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయులు కరుణశ్రీ, హైమద్, ఉపాధ్యాయురాలు రమాదేవి, తపస్ జిల్లా బాధ్యులు మహిపాల్‌రెడ్డి, రాజేందర్‌రావు, అధ్యక్షుడు మల్హాల్‌రావు, ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, కేజీబీవీ ఇన్‌చార్జి ఎస్‌వో రోజ పాల్గొన్నారు.


కోరుట్ల: వాగ్దేవీ మహిళా క్లబ్ సభ్యులను సత్కరిస్తున్న అలయన్స్ క్లబ్ ప్రతినిధులు

కోరుట్ల, మార్చి 8: పట్టణంలోని అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవలు చేస్తున్న వాగ్దేవీ మహిళా క్లబ్ సభ్యులను సత్కరించారు. పట్టణంలోని మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మహిళా పారిశుధ్య కార్మికులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సలహాదారు రాజేంద్రప్రసాద్, ప్రతినిధులు ధరందీప్, శ్రీహరి, మల్లికార్జున్, నాగేశ్వరరావు, సురేందర్, ప్రదీప్, రాజశేఖర్, సురేఖ, కల్యాణి, దేవిశ్రీ, సుజాత, రేవతి, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి ఒకరి మృతి

దేవయ్య(ఫైల్)

కొడిమ్యాల, మార్చి 8: ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని తిప్పాయిపల్లిలో జరిగింది. ఎస్‌ఐ సందీప్ తెలిపిన వివరాల ప్రకారం.. నాచుపల్లికి చెందిన సిరిమల్ల దేవయ్య(58) కొన్ని రోజులుగా భీవండిలో కుటుంబసభ్యులతో కలిసి ఉంటున్నాడు. దేవయ్యకు మతిస్థిమితం సరిగా లేదు. ఇటీవల నల్లగొండకు బంధువుల ఇంటికి శుభకార్యానికి వచ్చాడు. కాగా ఈనెల 7న ఉదయం వేప పుల్ల కోసం తిమ్మాయిపల్లికి చెందిన జంకె కమలాకర్‌రెడ్డి వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. దేవయ్య ఇంటికి రాకపోవడంతో శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులు బావి వద్దకు వెళ్లి చూడగా మృతి చెంది ఉన్నాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్‌ఐ తెలిపారు.

కోరుట్ల సీఐకి ఘన సన్మానం

కోరుట్ల, మార్చి 8: పట్టణంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో నూతనంగా సీఐగా బాధ్యతలు తీసుకున్న సురేశ్‌బాబును ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ప్రతినిధులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా భారత రాజ్యాంగం ముఖ్యాంశాల పుస్తకాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకుడు నర్సయ్య, రాజిరెడ్డి, శోభన్, నగేశ్, దేవయ్య, రంగయ్య, సురేందర్ పాల్గొన్నారు.

సీఐ సురేశ్‌బాబుకు రాజ్యాంగం పుస్తకాన్ని అందిస్తున్న నాయకులు